మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 93474 45050



రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :08 ఎడిటర్: గౌడిశాల సోమయ్య ఆదివారం 02-06-2024 పేజీలు :4 వెల : 2రూ




# తెలంగాణకు 4 కేంద్ర మంత్రి పదవులు అడుగుతాం

**నమస్తే హైదరాబాద్ :** దేశవ్యాప్తంగా లోక్ సభ ఎన్నికలకు సంబంధించిన ఎగ్జిట్ పోల్స్ విడుదల అయ్యాయి. తెలంగాణలో మొత్తం 17 సీట్లకుగానూ 8 నుంచి 9 స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని సర్వే సంస్థలు తెలిపాయి. ఈ సందర్భంగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. కేంద్రంలో కూడా కాంగ్రెస్ కు మంచి ఫలితాలు వస్తాయని ధీమాను వ్యక్తం చేశారు. అలాగే ప్రస్తుతం ఉన్న ఎగ్జిట్ పోల్స్ కాంగ్రెస్ కు 70 నుంచి 80 స్థానాలు చూపిస్తున్న నేపథ్యంలో సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్రంలో ఇండి కూటమి గెలుస్తుందన్నారు. ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేస్తే తెలంగాణకు 4 కేంద్రమంత్రి పదవులు అడుగుతాం అని తెలిపారు. తెలంగాణలోని 17 పార్లమెంట్ నియోజకవర్గాల్లో ఇండియా కూటమికు 8 సీట్లు, ఎన్డీయేకు 7, బీఆర్ఎస్ 1, ఎంఐఎం 1 స్థానంలో విజయం సాధించనున్నట్లు టీవీ9 పోల్ స్ట్రాట్, పీపుల్స్ ఇన్‌సైట్ ఎగ్జిట్ పోల్స్ తెలిపింది. అలాగే ఆరా మస్తాన్ సర్వే ప్రకారం తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి 7 నుంచి 8 పార్లమెంట్ స్థానాలు వస్తాయన్నారు. ఇక బీజేపీకు 8 నుంచి 9 పార్లమెంట్ స్థానాలు కైవసం చేసుకుంటుదని తెలిపింది. ఇతరులకు 1 స్థానం అని ప్రకటించింది. అందులో బీఆర్ఎస్, ఎంఐఎంలకు ఎవరికైనా రావొచ్చు అని చెబుతున్నారు. ఇదే ఆరా మస్తాన్ గతంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కూడా కచ్చితమైన అంచనాలను వెలువరించారు. అలాగే చాణక్య ఎక్స్ సర్వేలో కాంగ్రెస్ కు 9 నుంచి 11 స్థానాలు, బీజేపీకి 4 నుంచి 6 సీట్లు, బీఆర్ఎస్ కు కేవలం 0 నుంచి 1 సీటు రావొచ్చని అంచనా వేసింది. దీనిపై సీఎం రేవంత్ స్పందిస్తూ తమకు 12 సీట్లు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# మాకు ఎగ్జిట్ పోల్స్‌తో సంబంధం లేదు.. కేటీఆర్ షాకింగ్ కామెంట్స్



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్: తెలంగాణలో 4వ విడత లోక్‌సభ ఎన్నికలు మే 13న జరిగిన విషయం తెలిసిందే. అయితే ఈ ఓట్లను జూన్ 4వ తేదీన లెక్కించనున్నారు. కౌంటింగ్ కోసం పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. అయితే ఈరోజు మెజారిటీ సర్వేలు "ఎగ్జిట్ పోల్స్" ఫలితాలు ప్రకటించాయి. అయితే ఈ ఫలితాలు మరింత ఆసక్తిని రేపాయి. ఈ ఫలితాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తమకు ఎగ్జిట్ పోల్స్‌తో సంబంధం లేదని.. ఎగ్జాక్ట్ పోల్స్ కోసం ఎదురు చూస్తున్నామని అన్నారు. ఎగ్జిట్ పోల్స్‌ను పట్టించుకోమని కేటీఆర్ పేర్కొన్నారు.

# తెలంగాణ దశాబ్ది ఉత్సవాలకు సోనియాగాంధీ దూరం..



**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణ ఆవిర్భావ వేడుకలకు సోనియా వస్తారా? రారా? అంతకంటే ముందే ఈ అంశం రాజకీయ ప్రకంపనలు సృష్టించింది. సోనియా ఆహ్వానాన్ని బీజేపీ నేతలు తప్పుబట్టారు. అయితే తెలంగాణ దేవత అయిన సోనియాను ఎందుకు ఆహ్వానించకూడదని ప్రశ్నించారు అధికార పార్టీ నేతలు. చివరికి ఆమె వ్యక్తిగత కారణాలతో సోనియా గాంధీ తెలంగాణ పర్యటన రద్దు అయ్యింది.జూన్ 2న తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెట్టి సర్కార్ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఆవిర్భావ వేడుకలకు సోనియాను ఆహ్వానించింది రాష్ట్ర ప్రభుత్వం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వలో జరిగిన భేటీలో కేబినెట్ నిర్ణయించింది. ఈ నేపథ్యంలోనే తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీని ఢిల్లికి వెళ్లి ముఖ్య అతిథిగా రావాలంటూ ఆహ్వానించారు సీఎం రేవంత్ రెడ్డి. అయితే ఈ వేడుకలకు సోనియా గాంధీ హాజరు కావడం లేదని ఏఐసీసీ తెలిపింది. అనారోగ్యం కారణాలతో సోనియా గాంధీ తెలంగాణ పర్యటన రద్దు చేసుకున్నట్లు పేర్కొంది. కాగా, షెడ్యూల్ ప్రకారం ఆదివారం సోనియా గాంధీ తెలంగాణకు రావాల్సి ఉంది. వైద్యుల సూచన మేరకు తెలంగాణ పర్యటనకు రాలేకపోతున్నట్లు వెల్లడించారు.

# సీఎం రేవంత్ రెడ్డికి కేసీఆర్ బహిరంగలేఖ.. ఏమన్నారంటే..



**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణ ముఖ్యమంత్రికి కేసీఆర్ బహిరంగ లేఖ రాశారు. ప్రభుత్వం పక్షాన రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలకు రమ్మని ఆహ్వానం పంపారు. ఈ సందర్భంగా ప్రజల పక్షాన తాను ఈ బహిరంగ లేఖ రాస్తున్నాట్లు తెలిపారు. దశాబ్ది ఉత్సవాలకు బీఆర్ఎస్ పక్షాన ఎవరు హాజరు కారని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావాన్ని అమరవీరుల త్యాగాల ఫలితం అని కాకుండా, కాంగ్రెస్ దయాబిక్ష అని ప్రచారం చేస్తున్న మీ బావదారిద్ర్యాన్ని నిరసిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ఉద్యమాన్ని కాంగ్రెస్ రక్తసిక్తం చేసిందనేది సత్యం అన్నారు. మీరు దాచేస్తే తాగదని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి నోటి నుంచి ఇప్పటివరకు జై తెలంగాణ అనే నినాదాన్ని పలకలేదన్నారు. కాంగ్రెస్ ఇప్పటికీ మారలేదు ఇక మారదు అని విమర్శించారు. తెలంగాణలో ఆరు నెలలుగా కొనసాగుతున్న కాంగ్రెస్ పరిపాలన ఎందుకు నిదర్శనం అని అన్నారు. ఈ ఆరు నెలల్లో ప్రజా జీవితం అస్తవ్యస్తమైందని తెలిపారు.తెలంగాణలో ద్వి దశాబ్ధి ఉత్సవాలకు సీఎస్ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఈరోజు సీఎం రేవంత్ రెడ్డి గవర్నర్ కు కూడా స్వయంగా రాజ్ భవన్ కు వెళ్లి ఆహ్వానం అందించారు. ఈ నేపథ్యంలోనే గత రెండు రోజుల క్రితం సీఎం రేవంత్ సర్కార్ ప్రభుత్వం తరఫున మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు కూడా ప్రత్యేక ఆహ్వానం పంపించింది. జూన్ 2వ తేదీన ఉదయం 10 గంగలకు రాష్ట్ర ప్రభుత్వం పరేడ్ గ్రౌండ్?లో నిర్వహిస్తున్న తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల అధికారిక కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా మాజీ సీఎం కేసీఆర్?ను ఆహ్వానిస్తూ ప్రత్యేకంగా లేఖరాశారు సీఎం రేవంత్ రెడ్డి. అలాగే వ్యక్తిగత ఆహ్వాన పత్రిక పంపించినట్లు కూడా తెలిపారు. ఈ నేపథ్యంలో కేసీఆర్ ప్రతి ఉత్తరం రాయడం రాజకీయంగా సంచలనంగా మారింది. అయితే తెలంగాణ దశాబ్ధి ఉత్సవాలకు కేసీఆర్ హాజరుకావడం లేదనే విషయం రాష్ట్ర వ్యాప్తంగా హాట్ టాపిక్ గామారింది.

# దేశం వ్యాప్తంగా ముగిసిన లోక సభ ఎన్నికల ప్రక్రియ.. జూన్ 4న ఫలితాలు..

**నమస్తే హైదరాబాద్ :** దేశంలో ఎన్నికల పండగ ముగిసింది. లోక్‌సభ ఏడో విడత ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరగడంతో.. సుదీర్ఘ ఎన్నికల ప్రక్రియకు తెరపడింది. ఇక మిగిలింది ఫలితాలే. జూన్ 4న ఎన్నికల ఫలితాల వైపై ఇక అందరి చూపు మళ్లింది. దేశంలో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ముగిసింది. 44 రోజులపాటు సుదీర్ఘంగా సాగిన ఓటింగ్ ప్రక్రియలో దేశ ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఏప్రిల్ 19 నుంచి జూన్ ఒకటో తేదీ వరకు ఏడు దశల్లో ఎన్నికల సంఘం సుదీర్ఘంగా పోలింగ్‌ను నిర్వహించింది. చెదురుముదురు హింసాత్మక ఘటనలు మినిహా అంతా సవ్యంగానే సాగింది. ఇక చివరి విడత 7వ దశ పోలింగ్‌లో ఏడు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతం పరిధిలోని మొత్తం 57 నియోజకవర్గాల్లో ఓటర్లు తమ హక్కు వినియోగించుకున్నారు. ఉత్తర్ ప్రదేశ్‌లోని 13 లోక్‌సభ స్థానాలతో పాటు ఒక అసెంబ్లీ నియోజకవర్గానికి ఉపఎన్నిక జరిగింది. హిమాచల్ ప్రదేశ్‌లో 4 లోక్‌సభ స్థానాలతో పాటు ఆరు




అసెంబ్లీ నియోజకవర్గాలకు ఉపఎన్నిక జరిగింది.పంజాబ్ 13, బెంగాల్ 9, బిహార్ 8, ఝూర?ండ్ 3 లోక్‌సభ స్థానాలకు, ఒడిశాలోని 6 లోక్‌సభ, 42 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ ముగిసింది. ప్రధాని మోదీ, అనురాగ్ ఠాకూర్, కంగనా రనౌత్ సహా పలువురు ప్రముఖులు పోటీచేస్తున్న నియోజకవర్గాల్లోనూ ఓటర్లు తమ తీర్పును ఈవీఎంలలో నిక్షిప్తం చేశారు. ఫస్ట్ ఫేజ్?లో 102 స్థానాలకు ఎన్నికలు జరగగా.. 66.14 శాతం పోలింగ్ నమోదైంది. రెండో ఫేజ్ లో 89 స్థానాలకు ఏప్రిల్ 26న ఎన్నికలు జరగగా.. 66.71 శాతం పోలింగ్ నమోదైంది. మూడో విడతలో మే 7న 94 స్థానాలకు, నాలుగో విడతలో మే 13న 96 స్థానాలకు ఎన్నికలు జరగగా.. 65, 69 శాతం పోలింగ్ నమోదైంది. మే 20న 49 స్థానాలకు ఐదో విడత, మే 25న 57 స్థానాలకు ఆరో విడత ఎన్నికలయ్యాయి. ఐదో విడతలో 62శాతం ఓటింగ్ నమోదు కాగా.. ఆరో విడతలో 62శాతం నమోదైంది. ఇక చివరి విడతలో దాదాపు 60 శాతం నమోదైనట్లు తెలుస్తోంది. మొత్తంగా 545 స్థానాలకు విజయవంతంగా పోలింగ్ ముగిసింది. ఇక మిగిలింది ఫలితాలే. ఈవీఎంలలో ఉన్న నాయకుల భవిష్యత్తు తేలాలంటే మరో రెండ్రోజులు ఆగాల్సిందే.

## తోటి ఫోటో గ్రాఫర్ కు ఆర్థిక సాయం

### -బైక్ పై నుండి పడి గాయపడిన ఫోటోగ్రాఫర్



నమస్తే హైదరాబాద్ (పాలకుర్తి ప్రతినిధి): జనగామ జిల్లా పాలకుర్తి మండలం,చెన్నూరు గ్రామానికి చెందిన ఎలిగేటి సోమన్న బైక్ ప్రమాదంలో గాయపడగా సోమన్నను పరామర్శించిన పాలకుర్తి మండల ఫోటోగ్రాఫర్లు పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో జీడీ సంజయ్,బొమ్మగాని ప్రదీప్ కుమార్,రాపోలు రామ్,లక్ష్మణ్, గజ్జి రాజు, గుడికందుల నరేష్, శ్రీకాంత్ ,మహేష్ మొగుల ప్రదీప్,శేఖర్, మధు, బాబు, సురేష్,తదితరులు పాలొగొన్నారు.

## గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ కు ఎల్లవేళలా అండగా ఉంటా...

వరంగల్ పశ్చిమ ఎంఎల్ఏ నాయిని రాజేందర్ రెడ్డి



నమస్తే హైదరాబాద్ (హన్మకొండ ప్రతినిధి) : గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించతలపెట్టిన స్పోర్ట్స్ మీట్-2024 పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ప్రెస్ క్లబ్ లో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు అధ్యక్షతన జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఎల్ఏ నాయిని రాజేందర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ%ో%తాను రాజకీయాలలోకి వచ్చినప్పటి నుండి పదవులున్నా, లేకున్నా జర్నలిస్టులతో స్నేహపూర్వకంగా మెదులుతాన్నానని, మంచి, చెడులలో చేదోడు, వాదోడుగా నిలుస్తున్నానని అన్నారు. క్లబ్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించటం అభినందనీయమని చెప్పిన నాయిని %ో%.నిత్యం ఉరుకులు, పరుగులతో వార్తల సేకరణలో బిజీగా ఉండే జర్నలిస్టులకు క్రీడలు ఒక ఆటవిడుపుని అన్నారు. స్పోర్ట్స్ మీట్-2024 పోస్టర్ ను క్లబ్ బాధ్యులతో కలసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, కోశాధికారి బొల్ల అమర్, జర్నలిస్టు సంఘాల నేతలు బీఆర్ లెనిన్, తోట సుధాకర్, గడ్డం కేశవమూర్తి, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ బాధ్యులు, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## భక్తి ప్రపత్తులతో హనుమాన్ జన్మోత్సవ(జయంతి) వేడుకలు జరిగాయి



నమస్తే హైదరాబాద్ హన్మకొండ ప్రతినిధి తెలంగాణ గణపతిగా భాసిల్లిన కాజీపేట స్వయంభూ శ్రీశ్వేతార్కమూలగణపతి దివ్య క్షేత్రంలో వైశాఖ బహుళ దశమి హనుమజ్జయంతిని పురస్కరించుకొని దేవాలయంలో కొలువై ఉన్న క్షేత్రపాలకుడైన శ్రీయోగ ఆంజనేయస్వామివారికి విశేష పంచామృత, పంచవర్ణ, పానక మరియు ఏకధారాభిషేకాలు జరిగాయి.. దేవాలయ చైర్మన్ అయినవోలు వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో అయినవోలు సాయికృష్ణ శర్మ నేతృత్వంలో దేవాలయ అర్చకులు మనోజ్ త్రిపాఠి,హరికృష్ణస్వామి ఈ అభిషేకాలు జరిపారు.. అనంతరం అలంకరణ శ్రీరామనామ భజన, హనుమాన్ చాలీసా పారాయణం, సుందరకాండ పారాయణం, హనుమాన్ బడబానల స్తోత్రం, మన్యసూక్తం పారాయణలు నిర్వచించారు ... వివిధ ప్రాంతాల నుండి దర్శనానికి విచ్చేసిన భక్తులు శ్రీస్వామివారిని ఆరాధిస్తూ పునీతులయ్యారు... అనంతరం దేవాలయంలో కొలువై ఉన్న యాగశాల యందు ఆనంద్ త్రిపాటి,రోహిత్ ఉపాధ్యాయ హనుమాన్ మూలమంత్ర హవనం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ ఇంచార్జ్ పుల్యాల అరుణ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం స్వామి వేడుకలు ఘనంగా జరుతాయి అని మంగళ,శని వారాలు ఇక్కడి స్వామిని దర్శనం చేసుకోవడం మాత్రాన అన్ని కార్యాల్లో కార్యసిద్ధి కలుగుతుందనీ సమస్త జాతక, కుజాది సర్వ గ్రహాలు తొలిపోతాయని తెలిపారు... దేవాలయ కార్యకర్తలు శ్రీనమ్మ, అనురాధ, ఎన్.రాధ, ఉమా రాణి, అయితా ఉమాదేవి, అరుణ, వెంకటసాయి తేజ, పాక పవన్ కుమార్, సాత్విక్ భక్తులకి పానకం,కథలిఫల,తీర్థప్రసాద వితరణ చేశారు..... దేవాలయ సిబ్బంది మేనేజర్ లక్క రవి, అసిస్టెంట్ మేనేజర్ దుర్గం సుదీర్, పిఆర్వో మణిదీప్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొని భక్తులందరికీ అన్నపూర్ణ భవన్లో అన్నదానం నిర్వహించారు

## శ్రీ సోమేశ్వర ఆలయంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు




నమస్తే హైదరాబాద్ (పాలకుర్తి ప్రతినిధి): శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో శనివారం హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. క్షేత్రపాలకుడు అయినటువంటి శ్రీ భక్తాంజనేయ స్వామి వారికి హనుమాన్ జయంతి ఉత్సవంలో భాగంగా విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, మూల విరాట్ కి పంచామృత చందన అభిషేకములు, స్వామివారికి కి తమలపాకులు పుష్పాలంకరణ , వడ మాల తో అష్టోత్తర అర్చన అదేవిధంగా ఉత్సవ మూర్తికి విశేష అభిషేకములు, మన్యు సూక్త విధాన మూలమంత్ర హవనము, పూర్ణాహుతి నీరాజన మంత్ర పుష్పములు తీర్థప్రసాద వితరణ అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో భాగం లక్ష్మీప్రసన్న,ఆలయ అర్చకులు,సిబ్బంది,భక్తులు పాల్గొన్నారు.

## నిజమైన తెలంగాణ ఉద్యమకారులకు అన్యాయం



నమస్తే హైద్రాబాద్ (తిరుమలగిరి): తెలంగాణ నిజమైన ఉద్యమకారులను గుర్తించకపోవడం పట్ల తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన కొత్తగట్టు యాకయ్య మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద జాతీయ జెండా పట్టుకుని,నల్ల కండువా కప్పుకొని నిరసన వ్యక్తం చేశారు.తెలంగాణ మలిదశ ఉద్యమంలో స్వర్గీయ ఆలే నరేంద్ర ఉన్నప్పటినుండి ఉద్యమంలో చురుగ్గా పాల్గొంటూ అనేక నిర్బంధాలకు కేసులకు గురై,ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొని తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షలో భాగస్వామిని పోరాటం చేసినవారిని గుర్తించకుండా,ఎవరెవరినో గుర్తించి రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా హైదరాబాదులో ఎంపిక చేయడం సరికాదని,అప్పటి ఉద్యమకారుడు ప్రస్తుత స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ కు తెలియదా..తిరుమలగిరి ప్రాంతంలో అసలైన ఉద్యమకారులు ఎవరో అని ప్రశ్నించారు. తిరుమలగిరిలో తెలంగాణ ఉద్యమకారుల ఎంపికలో తనకు అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.నాటి నుండి నేటి వరకు నమ్మిన నాయకుని కోసం సిద్ధాంతం కోసం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావాన్ని స్వాగతించినోన్ని నాకంటే ఎక్కువ ఈ ప్రాంతంలో ఉద్యమకారులు ఎవరని ఇప్పటికైనా ఈ తప్పిదాన్ని వెనక్కి తీసుకురా అసలైన ఉద్యమకారులను గుర్తించాలని జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని,అధికారులను నాయకులను వేడుకొన్నారు. గత పాలకులు చేసిన తప్పే..నేటి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని గుర్తు చేశారు.నిజమైన ఉద్యమకారులకు న్యాయం జరిగేంత వరకు పోరాటాలు చేస్తూనే ఉంటామని డిమాండ్ ను వినిపించారు.

## దొంగల ముఠా అరెస్ట్ రిమాండ్ కు తరలింపు



ఘట్కేసర్ జూన్ 1 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధి లో మే 7వ తేదీన ఘట్కేసర్ మాధవరెడ్డి బ్రిడ్జి పక్కన ఉన్న కౌసల్య వెంచర్ కాలనీ లోని వీరన్న గారి పోచారెడ్డి ఇంటిలో వర్షం వస్తున్నప్పుడు సాయంత్రం 6 గంటల సమయంలో కాంపౌండ్ వాల్ గోడ దూకి ప్రధాన ద్వారం తాళం పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించి, బెడ్రూంలో అల్మారా తాళం పగలగొట్టి అందులో ఉన్నటువంటి 41 గ్రాముల బంగారం, 40 తులాల వెండి పూజ వస్తువులు దొంగిలించారు. ఇట్టి విషయంలో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించి, ఘట్కేసర్ పట్టణంలో ఉన్నటువంటి సీసీటీవీ ఫుటేజ్ ను అన్నింటిని పరిశీలించిన తర్వాత ఒక ఆటోలో వచ్చి దొంగతనం చేసినట్టు గుర్తించారు. ఇట్టి నేరస్తుల కోసం అవకాశం ఉన్నటువంటి ప్రతి ప్రదేశంలో వారి కోసం ఘట్కేసర్ పోలీసులు ప్రయత్నం చేసినారు, ఐతే ప్రతి రోజు మాదిరిగానే ఈరోజు ఉదయం 6 గంటలకు యంనంపెట్ చౌరస్తా దగ్గర ఘట్కేసర్ పోలీసులు వాహనాల తనిఖీ చేస్తుండగా ఈనెల 7 వ తారీకు నేరానికి ఉపయోగించిన ఆటో కనిపించడంతో దానిని ఆపి తనిఖీ చేస్తుండగా అందులో నేరస్తులు పారిపోయే ప్రయత్నం చేయగా వారిని పట్టుకుని, తనిఖీ చేసి విచారించగా వారు ఈనెల 7 తారీఖున కౌసల్య వెంచర్ లో ఒక ఇంటిలో దొంగతనం చేసినట్టు నేరము ఒప్పుకున్నారు. అలాగే వారి దగ్గర ఉన్నటువంటి ప్లాస్టిక్ కవర్ ను తనిఖీ చేయగా అందులో దొంగిలించినటు వంటి 41 గ్రాముల బంగారు నగలు, 40 తులాల వెండి పూజ వస్తువులు ఉన్నాయి, అక్కడే పంచనామా నిర్వహించి నేరం ఒప్పుకోవడంతో అనంతరం నేరస్తులైన బొందల మల్లేష్ ( మహబూబ్), భూపని ఆకాష్, షేక్ అల్తాఫ్, మరియు వెంకట ప్రసాద్ లను అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించామని సీఐ సైదులు తెలిపారు.

## మెడిసిన్ విద్యార్థి చదువుకి బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చేయూత

### అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందజేత



ఉప్పల్ (నమస్తే హైదరాబాద్) :మల్లాపూర్ డివిజన్ నెహ్రూ నగర్ కి చెందిన ఆటో డ్రైవర్ చుంచు నర్సింగ్ రావు కూతురు గీతాంజలి ఖమ్మం లోని మమత మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ 3 వ సంవత్సరం చదువుతుంది. రెండు సంవ్సరాల నుండి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఫీజు మొత్తం తానే భరిస్తూ వస్తున్నాడు.మెడిసిన్ చదువు చదివే స్థోమత లేక ఇబ్బంది పెడుతున్న విషయం తెలుసుకున్న బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తన ట్రస్ట్ ద్వారా రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారు మాట్లాడుతూ బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మెడిసిన్ సీటు సాధించిన వారికి 5 సంవత్సరాలకు అయ్యే ఫీజు మొత్తం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చెల్లించడం నిజంగా గొప్ప విషయం అని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని స్పీకర్ అభినందించారుమరింత ప్రజా సేవ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, బోదాసు లక్ష్మి నారాయణ, నాగారం బాబు చిన్న దుర్గయ్య , కల్వాల అంజి , రఘు తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధు అవినీతిపై విచారణ లో జాప్యమెలా...?

నమస్తే హైద్రాబాద్ తిరుమలగిరి, తిరుమలగిరి మండలంలో జరిగిన దళిత బంధు అవినీతిపై విచారణ జరపడంలో సంబంధిత అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు స్థానిక శాసనసభ్యులు జాప్యం చేస్తున్నట్లు తెలుస్తోంది, గత,బి, ఆర్,ఎస్,ప్రభుత్వం దళితులు ఆర్థికంగా అభివృద్ధి చెంది వారికి ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టిందని పలువురు తెలిపారు, ఆనాటి ప్రభుత్వం ఎంతో సదుద్దేశంతో సమాజాన్ని సమాజంలో ఆర్థికంగా వెనుకబడ్డ దళితులు అభివృద్ధి చెందాలని ఉద్దేశంతోనే ఈ పథకాన్ని ప్రవేశపెట్టగా, ఈ పథకం కొంతమంది దళారులకు ఉపాధిగా మారిందని పలువురు తెలిపారు, తిరుమలగిరి మండలాన్ని గత ప్రభుత్వం దళిత బంధు పథకంలో పైలెట్ ప్రాజెక్టుగా ప్రకటించి మండలంలో ఉన్న సుమారు 2వేల మంది లబ్ధిదారులకు దళిత బంధు పథకాన్ని అమలు చేశారు, ఇందుకుగాను పైలెట్ ప్రాజెక్టుగా ప్రకటించిన మండలంలో జిల్లా స్థాయి అధికారుల ద్వారా గ్రామాల్లో గ్రామసభలతోపాటు విచారణ చేపట్టి లబ్ధిదారుల ఎంపికను పారదర్శకంగా నిర్వహించారు, అలాగే ఈ మండలానికి సుమారు 2వేలకోట్ల రూపాయల మేరకు నిధులను మంజూరు చేశారు మంజూరు చేసిన అనంతరం లబ్ధిదారులు కోరుకున్న యూనిట్లను ఎంపిక కోసం బ్యాంకుల ద్వారా ప్రత్యేకంగా వారికి ఖాతాలు తెరిపించారు డ్రా చేయకుండా సీలింగ్ విధించారు,దీంతో లబ్ధిదారులు తమ ఎంచుకున్న యూనిట్ ను సంబంధిత మండల లేదా మున్సిపల్ స్థాయిలో అధికారులను నుండి ఎంపిక చేసిన కంపెనీ యజమానులకు కొటేషన్లను పంపారు,దీంతో పోటీ పెరగడంతో లబ్ధిదారులు తమకు ఈ పథకం వర్తిస్తుందో వర్తించదో నని దళారులను ఆశ్రయించి మోసపోయారు, ఇదే ఆధునుగా భావించిన కొంతమంది దళారులు ఒక్కొక్క లబ్ధిదారుల దగ్గర నాలుగు నుండి ఐదు లక్షల వరకు వసూలు చేసి యూనిట్ సంబంధించిన మెటీరియల్ ఇవ్వకుండా డబ్బులు ఇచ్చారని ఆరోపణ వినిపిస్తున్నాయి ,కొంతమంది అధికారులతో పాటు మున్సిపల్ గ్రామపంచాయతీ మండల స్థాయిలో పనిచేసే కిందిస్థాయి సిబ్బంది మామూళ్లు ఇచ్చిన వారికే కొటేషన్లు ఇచ్చి వారికి అధికారులతో యూనిట్ మంజూరు చేసినట్లు తెలుస్తోంది ఇందుకు, ఒక్కో ఉద్యోగి సుమారు లక్షల్లో సంపాదించారు అలాగే కొటేషన్ దారులు ఒక్కొక్కరు 5 నుంచి 6 కోట్ల వరకు చేతులు మారాయని ఆరోపణ వినిపిస్తున్నాయి, ఈ విషయమై లబ్ధిదారులు ఆందోళన కూడా చేశారు, అయినా ఫలితం




లేకుండా పోయింది,గత ప్రభుత్వంలో జరిగిన అవినీతిపై వ్యతిరేకతోనే శాసనసభ ఎన్నికల్లో తుంగతుర్తి నియోజకవర్గం ప్రజలు కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేను అత్యధిక మెజార్టీతో గెలిపించారు, స్థానిక ఎమ్మెల్యే మందుల సామిల్ ఎమ్మెల్యే గెలవగానే దళిత బంధు లోజరిగిన అవినీతిపై విచారణ జరిపించి లబ్ధిదారులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు, అందుకోసం అసెంబ్లీలో కూడా ఈ విషయంపై ప్రత్యేక అంశాన్ని లేవనెత్తారు,ఇదే ఆధునుగా కొంతమంది లబ్ధిదారులు ఆయా కొటేషన్స్ దారుల ఇళ్ళ ముందు ఆందోళన చేయడంతో ఉద్రిక్త పరిస్థితిగా మారింది, లబ్ధిదారులను ఆందోళన చేయాలంటూ కొంతమంది అధికార పార్టీకి చెందిన చోట లీడర్లు వారితో ఆందోళన చేయించారనే పుకార్లు పిలిపించాయి, ఇందుకోసం లబ్ధిదారులకు కొంత మేరకు డబ్బులు కూడా ఇచ్చినట్లు తెలుస్తోంది,ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే తిరుమలగిరి మండల రెవెన్యూ కార్యాలయంలో దళిత బంధు ఫిర్యాదుల బాక్సులు ఏర్పాటు చేసిన ఫలితం లేకుండా పోయింది విచారణ చేపిస్తామని రికవరీ చేస్తామని చెప్పినా నేటి వరకు విచారణ చేయడంలో జాప్యం చేస్తున్నారని ఆరోపణ నిర్మిస్తున్నాయి,దళిత బందు లో అవినీతికి పాల్పడ్డ ప్రజాప్రతినిధులు తోపాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు అందరూ నేడు కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ స్థానిక ఎమ్మెల్యే వెంటే తిరుగుతున్నారు, దీంతో లబ్ధిదారులు తమ విచారణ సాగుతుందా మాకు న్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు,ఆనాడు గులాబీ జెండా కప్పుకొని అవినీతికి పాల్పడేవారు కాంగ్రెస్ కండావకుని కప్పుకొని ఎమ్మెల్యే చుట్టూ తిరగడం హాస్యాస్పదంగా ఉందనీ కనీసం దళిత బంధుపై విచారణ కూడా చేస్తామని నేటి వరకు కూడా ఎమ్మెల్యే ప్రకటించకపోవడం, కేవలం మున్సిపల్ చైర్మన్ పై అవిశ్వాసం కోసమే దళిత బంధుపై విచారణ అంటూ కొంతమంది ప్రచారం చేసి అవినీతిపరు లైనా కౌన్సిలర్లను భయభ్రాంతులకు గురిచేసి బలవంతంగా పార్టీలో చేర్చుకున్నారు న్న విమర్శలు వినిపిస్తున్నాయి, కౌన్సిలర్లు మున్సిపల్ చైర్మన్ పై అవిశ్వాసానికి సంతకం పెట్టినట్టు తెలుస్తోంది,ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు కావస్తున్న ఇప్పటికైనా అధికారుల తో పాటు స్థానిక ఎమ్మెల్యే స్పందించి దళిత బంధుపై విచారణ జరిపి లబ్ధిదారులకు న్యాయం చేయాలని పలువురు ప్రజలు కోరుతున్నారు,

# తెలంగాణ సాధనలో తన వంతు కృషిచేసిన పాలకుర్తి శేషగిరి రావు



మేడిపల్లి (నమస్తే హైదరాబాద్) : ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా జేఏసీ ఆధ్వర్యంలో మేడిపల్లి గ్రామ బిజెపి అధ్యక్షుడు పాలకుర్తి శేషగిరిరావు ఉద్యమ కెరటంలా ముందుండి 14 రోజులు పాటు నిరసనలు, నిరాహార దీక్షలు, బైక్ ర్యాలీలు రోడ్లపై వంట వార్పు, 48 గంటల బంద్, సబ్బండ వర్గాలు రోడ్లపైకి వచ్చి జాతీయ రహదారులు దిగ్బంధనం చేసి, జేఏసీ ఆధ్వర్యంలో మిల్టెంట్ తరహాలో కార్యక్రమాలు నిర్వహించి ఆమరణ నిరాహార దీక్షలో పాల్గొన్న ఎంతోమంది త్యాగాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. మేడిపల్లి లో ఆనాడు తెలంగాణ రాష్ట్ర సాధనలో పాల్గొన్న బిజెపి నాయకులు నల్ల భాస్కర్ రెడ్డి నరహరి రెడ్డి అపలాచారి జైపాల్ రెడ్డి వేణు పంగ మహేందర్ పల్లె బాలరాజ్ గౌడ్ కుమారస్వామి లు పాల్గొన్నారు.

## నిన్నటివరకూ సొంతిల్లు, ఉమ్మడి ఇల్లు అయిన హైదరాబాద్ రేపటి నుంచి ఆంధ్రులకు అద్దె ఇల్లు కాబోతోంది...



నమస్తే హైదరాబాద్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ కు పదేళ్ల గడువు రేపటితో ( జూన్2) ముగుస్తుంది..ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ ను మరికొన్నాళ్లు పొడిగించాలనే డిమాండ్లు రాష్ట్రం నుంచి ఇటీవల తెరపైకి వచ్చిన సంగతి తెలిసిందే.మరి ఈ విషయంపై ఎన్నికల ఫలితాల తర్వాత ఏమైనా పునరాలోచన చేసే అవకాశం కేంద్రంలోని పెద్దలకు ఉంటుందా..? హైదరాబాద్ తో ఆంధ్రుల ఆత్మీయ బంధం కొనసాగినా.. అధికారిక సంబంధం మాత్రం ఇప్పటితో ముగిసినట్లేనా అనేది వేచి చూడాలి..!

# పిర్జాదిగూడలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా దశాబ్ది వేడుకలు

- అమరుల యాదిలో తెలంగాణ
- స్వరాష్ట్ర సాధనలో అసువులు బాసిన అమరవీరులందరికి ఘన నివాళులు





మేడ్చల్ జిల్లా, మేడిపల్లి (నమస్తే హైదరాబాద్): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ దశాబ్ది వేడుకలను ఘనంగా నిర్వహించాలన్న తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు బండారి రవీందర్ సూచనలతో పార్టీ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు నగర పరిధిలోని అమర వీరుల స్తూపం వద్ద స్వరాష్ట్ర సాధనలో అసువులు బాసిన అమరవీరులకు ఘనంగా పుష్పాంజలి ఘటించి నివాలి అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....నీళ్లు, నిధులు, నియామకాలు.. ఈ నినాదంతో తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున లేసింది. కోట్లాది మందిని ఏకం చేసి ప్రత్యేక రాష్ట్ర సాధన దిశగా సాగింది. ఎంతో మంది తెలంగాణ అమరవీరుల త్యాగఫలంతో, ఉద్యమకారుల పోరాటంతో 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది. ప్రత్యేక రాష్ట్ర పోరాటంలో అన్ని వర్గాలవారు పాల్గొన్నారన్నారు. ఎంతోమంది ఈ రాష్ట్రం కోసం ప్రాణత్యాగాలు చేశారని, తెలంగాణ ఉద్యమ అమరవీరులందరికీ, వారి అంకిత భావానికి హృదయపూర్వకంగా నివాళి అర్పిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మధుసూదన్ రెడ్డి,బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు నిర్మల,మైనారిటీ అధ్యక్షులు జిలాని పాషా,యూత్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, డివిజన్ల అధ్యక్షులు జావీద్ ఖాన్,ఆంజనేయులు, బాలరాజు,వెంకన్న,యాసారం శ్రీనివాస్, కిరణ్, జగన్ రెడ్డి,శంకర్ రావు, నాయకులు జోగి రెడ్డి, మల్లం వెంకట్ గౌడ్, చిర్ర సంతోష్ రెడ్డి,శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం రూరల్ మండల పర్యటనలో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



నమస్తే హైదరాబాద్ : పార్లమెంట్ ఎన్నికల్లో మీరు పడ్డ కష్టానికి కృతజ్ఞతలుఇందిరమ్మ రాజ్యం రావాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాప్రభుత్వం ని తెచ్చుకున్నారు.మీ కష్టంతోనే ఇంత ఉన్నతమైన పదవిలో ఉన్నాను..పేదవారికి అవసరమైన రెండు పోర్టు పొలియోల్లో ఉన్నా..పేదల ప్రభుత్వం లో ప్రజలు కోరిన కోరికల్లో అన్నింటినీ నెరవేర్చడానికి కృషి చేస్తాగత బీఆర్ఎస్ ప్రభుత్వం లో పేదవారి కలలు కలలు గానే మిగిలాయి...పాలేరు నియోజకవర్గం నా సొంత ఇల్లుమీ రుణం తీర్చుకునే అవకాశం భగవంతుడు నాకు ఇచ్చాడు.సంవత్సరంలో నే పాలేరు నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు పూర్తి చేయిస్తా...గత ప్రభుత్వం లో పేరు అడ్డంపెట్టుకుని సంస్థలకు ఆస్తులు పోయాయి...ప్రభుత్వ ఆస్తుల చుట్టు ప్రహరీ కట్టించి వాటిని రక్షిస్తాం.. పాలేరు లో రాబోయే ఐదు సంవత్సరాల్లో రాష్ట్రంలో ఇళ్ళు పూర్తి చేస్తే పాలేర ప్రజలకు మూడు సంవత్సరాల్లోనే పూర్తి చేయడం.నాలక్ష్యం..ప్రభుత్వ స్థలాలు అన్నీ బయటకు తీయించి అర్హులైన వారికి ఆ స్థలాలు ఇస్తాం...గడిచిన పది సంవత్సరాల్లో ఒక్క రేషన్.కార్డు.ఇవ్వలేదు...తప్పకుండా మీ కష్టాలలో పెద్ద కొడుకుగా ఉండి పనిచేస్తా..

## హనుమాన్ జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించిన నక్కబాలమ్మ, ఆగయ్య



పోచారం జూన్ 1 (నమస్తే హైదరాబాద్)మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపల్ పరిధిలోని యంనంపేట గోదా రంగనాయక స్వామి వెంకటేశ్వర దేవాలయం లో హనుమాన్ జయంతి సందర్భంగా హనుమంతుని పల్లకి సేవ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భక్తులు ఆరు గంటల నుంచి స్వామి వారికి అభిషేకం గోత్రనామాలతో స్వామిని దర్శించుకోవడం జరిగిందని ఆలయ అర్చకులు తెలిపారు. అనంతరం శ్రేయాన్స్ పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అన్నదాన దాతలు నక్క ఆగయ్య, నక్క బాలమ్మ , నక్కభాస్కర్, కార్తీక్ రావు ,సాయి తేజ, అల్లే కరుణాకర్, శ్రీవాణి అభిరామ్, గణిత్. ఈ కార్యక్రమంలో పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, నర్రి కాశయ్య ఆలయ మాజీ చైర్మన్ రాజేష్ గౌడ్, పోలగొని సహదేవ్ గౌడ్, నర్రి శ్రీశైలం, మీసాల రవి, మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సినిమా



## మహేష్ బాబు ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్.



మహేష్ బాబు ఫ్యాన్స్ అంతా ఇప్పుడు రాజమౌళి సినిమా సినిమాకోసం ఈగర్ గా ఎదుచూస్తున్నారు. మహేష్ బాబు, రాజమౌళి సినిమా అనౌన్స్ చేసిన దగ్గర నుంచి ఈ సినిమా పై భారీ బజ్ క్రియేట్ అయ్యింది. రాజమౌళి చివరి సినిమా 'ఆర్ఆర్ఆర్' విడుదలై రెండేళ్లు పూర్తవుతుంది. ఈ క్రమంలోనే తదుపరి సినిమా స్క్రిప్ట్ వర్క్ లో బిజీ అయిపోయాడు. మహేష్ బాబు నటించిన 'గుంటూరు కారం' విడుదలై యావరేజ్ గా నిలిచింది. దాంతో ఫ్యాన్స్ ఇప్పుడు రాజమౌళి సినిమా పై హైప్ క్రియేట్ అయ్యింది. ఈ సినిమా గురించి ప్రతిరోజు రకరకాల వార్తలు వినిపిస్తూనే ఉన్నాయి. ఈ సినిమాలో హాలీవుడ్ బ్యూటీ హీరోయిన్ గా నటిస్తుందని టాక్ వినిపిస్తుంది. తాజాగా ఈ సినిమా గురించి మరో వార్త ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. మహేష్ బాబు ప్రస్తుతం రాజమౌళి సినిమా కోసం సిద్ధమవుతున్నాడు. 'గుంటూరు కారం' విడుదల తర్వాత జనవరిలో జర్మనీ వెళ్లాడు. అక్కడ శిక్షణ కూడా పొందాడు. ఈ శిక్షణ తర్వాత ఆయన ఇండియాకు తిరిగి వచ్చాడు. అప్పటి నుంచి సినిమా కోసం ప్రిపరేషన్‌లో ఉన్నాడు. మరో రెండు నెలల పాటు ఈ సినిమా కోసం సిద్ధమవుతున్నారని తెలుస్తోంది. ఆగస్టు నాటికి సినిమా సెట్స్ పైకి వెళ్లనుందని తెలుస్తోంది. వచ్చే ఏడాది ఈ సినిమా విడుదలయ్యే అవకాశం ఉంది. రాజమౌళి ఏ సినిమా తీసినా దానికి చాలా ప్రిపేర్ అవుతారు. అలాగే ఇప్పుడు మహేష్ సినిమా కోసం కూడా చాలా ప్రిపరేషన్ చేస్తున్నారని తెలుస్తోంది. అందుకు తగ్గట్టుగానే సినిమా చేయడానికి ప్రయత్నిస్తాడు. మహేష్ బాబు సినిమా కోసం రాజమౌళి చాలా ప్లాన్ చేస్తున్నారు. వివిధ భాషలకు చెందిన ఆర్టిస్టులు ఈ సినిమాలో నటిస్తున్నారు. రాజమౌళి సినిమాలు అద్భుతంగా ఉంటాయి. ప్రతి సన్నివేశాన్ని గ్రాండియర్‌గా తెరకెక్కించాడు. అందుకే ఆయన సినిమాలంటే అభిమానులకు ఆదరణ ఎక్కువ. ఆయన తండ్రి విజయేంద్ర ప్రసాద్ రాజమౌళి సినిమాలకు కథలు రాస్తారు. మహేష్ బాబు-రాజమౌళి సినిమాకు కథను ఆయనే రాశారు. ఈ సినిమా ఆఫ్రికన్ ఫారెస్ట్ నేపథ్యంలో ఉంటుందని తెలుస్తోంది.

# మీరు చికెన్ తింటున్నారా? జాగ్రత్త..



చికెన్ వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలేంటో తెలుసా? సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ (సిఎఇ)లోని లేబొరేటరీ పరిశోధనలో చికెన్‌లో 40 శాతం యాంటీబయాటిక్ అవశేషాలు ఉన్నాయని కనుగొన్నారు. చికెన్‌లో ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. కానీ ఇటీవలి కొన్ని పరిశోధనలు దీనిని తినే వ్యక్తులలో రోగనిరోధక శక్తి బలహీనపడవచ్చని, యాంటీబయాటిక్స్‌కు తక్కువ అవకాశం ఉందని కూడా వెల్లడించింది.

మీరు చికెన్ తింటే జాగ్రత్తగా ఉండండి

కోళ్లకు వివిధ రకాల వ్యాధుల నుంచి రక్షణ కల్పించేందుకు లేదా అవి వేగంగా ఎదగడానికి, బరువు పెరగడానికి యాంటీబయాటిక్స్ ఇస్తారు. కాబట్టి మీరు ఆ చికెన్ తింటే, అది మీ శరీరంపై ప్రతికూల ప్రభావాలను కలిగిస్తుంది. ఎందుకంటే చికెన్‌లోని యాంటీబయాటిక్స్ మీ శరీరంలోకి వెళ్తాయి. ఆ తరువాత, మీ శరీరం దానికి అలవాటుపడుతుంది. కానీ ఒక వ్యక్తి అనారోగ్యానికి గురైనప్పుడు, యాంటీబయాటిక్స్ తగినంత వేగంగా పని చేయవు. అందుకే వారికి ఎక్కువ మోతాదులను ఇస్తారు. శరీరానికి హాని కలిగించేవి.

ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ఏమిటి?

ప్రపంచ వ్యాప్తంగా కోవిడ్-19 మహమ్మారి సమయంలో యాంటీబయాటిక్స్‌ను విచక్షణారహితంగా ఉపయోగించారని ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక పేర్కొంది. కానీ చాలా మంది ఇప్పుడు యాంటీబయాటిక్స్ ప్రభావాన్ని చూడటం లేదు. దాదాపు 75 శాతం మంది రోగులు యాంటీబయాటిక్స్‌తో చికిత్స పొందుతున్నారని %ఔనూ% నివేదిక కనుగొంది. కానీ అది పని చేయనప్పుడు, ఎక్కువ మోతాదులు అవసరం. కానీ శరీరం కూడా దానికి ప్రతిస్పందించడం ఆపే సమయం వస్తుంది.

%జూఎ×ణ%-19 మహమ్మారి సమయంలో యాంటీబయాటిక్ వాడకం ప్రబలంగా ఉంది. తూర్పు మధ్యధరా, ఆఫ్రికన్ ప్రాంతంలో ఇది 83 శాతం పెరిగింది. అయితే పశ్చిమ పసిఫిక్ ప్రాంతంలో 33 శాతం పెరిగింది. తీవ్రమైన %జూఎ×ణ%-19 ఉన్న వ్యక్తులకు అత్యధిక మోతాదులో యాంటీబయాటిక్స్ ఇచ్చారు.రోగికి యాంటీబయాటిక్స్ అవసరమైనప్పుడు, దుష్ప్రభావాలు కూడా ఉంటాయి. అనవసరంగా ఉపయోగించినప్పుడు, అవి ప్రమాదాన్ని కలిగిస్తాయి. జనవరి 2020 %-% మార్చి 2023 మధ్య 65 దేశాల్లోని ఆసుపత్రులలో చేరిన 4,50,000 మంది రోగుల డేటా ఆధారంగా ఈ ఫలితాలు కనుగొన్నారు.

# ద్రాక్ష ప్రతి రోజూ తింటున్నారా..



ఈ మధ్య కాలంలో ప్రతి ఒక్కరూ పండ్ల నుంచి ఆరోగ్యాన్ని కాపాడుకుంటున్నారు. దీనికి కారణం సహజంగా లభించే ప్రోటీన్లు, ఇమ్యూనిటీలు పండ్లలో పుష్కలంగా ఉండటమే అంటున్నారు పరిశోధకులు. పచ్చి ద్రాక్ష కంటే నల్ల ద్రాక్ష తినడం మంచిదని సూచిస్తున్నారు. ఎందుకంటే వాటి చర్మంలో రెస్వెరాట్రాల్, యాంటీఆక్సిడెంట్ ఉంటుంది.ఇది బరువు తగ్గడంలో సహాయపడుతుంది. ద్రాక్షపండు తినడం వల్ల కలిగే ప్రయోజనాల ఇప్పుడు తెలుసుకుందాం. ఎండు ద్రాక్ష అయినా, తాజా ద్రాక్ష అయినా.. దాని రుచిని ఇష్టపడని వారు ఉండరు. ద్రాక్ష రుచికే కాదు ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుందని అనేక అధ్యయనాల్లో వెల్లడైంది. ద్రాక్ష ఆకుపచ్చ, నలుపు రంగులో ఉంటుంది.ద్రాక్షలో పోషక విలువలు ఉన్నందున, వాటిని క్రమం తప్పకుండా తినడం ఆరోగ్యానికి మేలు చేస్తుంది. అలాగే దీర్ఘకాలిక వ్యాధులు తగ్గించడంలో సహాయపడతాయి. ప్రతిరోజూ ద్రాక్ష తినడం వల్ల బరువు పెరగకుండా నిరోధించవచ్చు. ద్రాక్షలో నీటి శాతం ఎక్కువగా ఉండటం వల్ల త్వరగా కడుపు నిండిన అనుభూతి కలుగుతుంది.బరువు తగ్గడానికి ఇదే ప్రధాన కారణం. ద్రాక్షలో ఉండే ఫైబర్ కూడా శరీరానికి కావల్సిన శక్తిని అందిస్తుంది. మలబద్ధకం సమస్యను నిర్మూలిస్తుంది. ఇతర పండ్లతో పోలిస్తే ద్రాక్షలో కేలరీలు తక్కువగా ఉంటాయి. ద్రాక్షలో విటమిన్ సి అధికంగా ఉండటం వల్ల రోగనిరోధక వ్యవస్థను పెంచడంలో సహాయపడుతుంది. ద్రాక్ష జీర్ణక్రియ వ్యవస్థ మెరుగుపడేందుకు సహాయపడుతుంది.ద్రాక్షలో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ పదార్థాలు గుండెల్లో మంటను తగ్గించడంలో సహాయపడతాయి. అలాగే ఆర్థరైటిస్, ఆస్తమా, కొన్ని రకాల క్యాన్సర్ వంటి అనేక దీర్ఘకాలిక వ్యాధులను నిర్మూలిస్తుంది. అలాగే మధుమేహం, క్యాన్సర్, గుండె జబ్బులతో సహా అనేక వ్యాధుల బారినపడకుండా చేస్తుంది.

## పంత్ మెరుపులు, పాండ్యా ఫినిషింగ్ టచ్.. బంగ్లా టార్గెట్ ఎంతంటే?



ఐసీసీ 20 ప్రపంచకప్ 2024లో 15వ ఆఖరి వార్మప్ మ్యాచ్‌లో టీమిండియా బ్యాటర్లు సమష్టిగా రాణించారు. ఓపెనర్ సంజూ శాంసన్ మినహా మిగతా బ్యాటర్లు అంతా మోస్తరు పరుగులు చేశారు. ముఖ్యంగా 18 నెలల తర్వాత పునరాగమనం చేసిన వికెట్ కీపర్ అండ్ బ్యాటర్ రిషబ్ పంత్ మెరుపు అర్ధ సెంచరీ సాదించాడు. సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా, కెప్టెన్ రోహిత్ శర్మ కూడా రాణించడంతో నిర్ణీత 20 ఓవర్లలో టీమిండియా 5 వికెట్ల నష్టానికి 182 పరుగులు చేసింది. టీమ్ ఇండియా నుంచి మొత్తం 7 మంది బ్యాటింగ్ చేశారు. ఓపెనర్ గా వచ్చిన సంజూ శాంసన్ ఒక్క పరుగుకే ఔటయ్యాడు. రవీంద్ర జడేజా 4 పరుగులు చేసి నాటౌట్‌గా వెనుదిరిగాడు. మిగిలిన 5 మంది రెండంకెలకు చేరుకోగలిగారు. టీమిండియా తరఫున రిషబ్ పంత్ 32 బంతుల్లో 53 పరుగులు చేశాడు. అర్ధ సెంచరీ తర్వాత పంత్ రిటైరయ్యాడు. పంత్ తర్వాత హార్దిక్ పాండ్యా టీమిండియా తరఫున అత్యధిక పరుగులు చేశాడు. పాండ్యా 23 బంతుల్లో 4 సిక్సర్లు, 2 ఫోర్లతో 40 పరుగులు చేశాడు. సూర్యకుమార్ యాదవ్ 18 బంతుల్లో 31 పరుగులు చేశాడు. కెప్టెన్ రోహిత్ శర్మ 19 బంతుల్లో 23 పరుగులు జోడించాడు. శివమ్ దూబే 16 బంతుల్లో 14 పరుగులు చేశాడు. బంగ్లాదేశ్ నుంచి మొత్తం 8 మంది బౌలర్లు బౌలింగ్ చేశారు. మెహదీ హసన్, మహ్మదుల్లా, షోరిఫుల్ ఇస్లాం, తన్వీర్ ఇస్లాం తలా 1 వికెట్ తీసుకున్నారు.

టీమ్ ఇండియా

రోహిత్ శర్మ (కెప్టెన్), రిషబ్ పంత్ (వికెట్ కీపర్), యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, సూర్యకుమార్ యాదవ్, సంజూ శాంసన్, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, మహ్మద్ సిరాజ్, యుజ్వేంద్ర చాహల్.

బంగ్లాదేశ్ జట్టు: నజ్ముల్ హొస్సేన్ శాంటో (కర్ధర్), జాకర్ అలీ (డబ్ల్యూకే), లిటన్ దాస్, సౌమ్య సర్కార్, తౌహీద్ హృదయ్, షకీబ్ అల్ హసన్, మహ్మదుల్లా, మహేదీ హసన్, రిషాద్ హొస్సేన్, తస్కిన్ అహ్మద్, ముస్తాఫిజుర్ రెహమాన్, తన్జిద్‌జ్‌జిద్‌స్లాం, తాంజిద్‌జ్ ఇస్లాం హసన్ సాకి, తన్వీర్ ఇస్లాం.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9347445050,RNI APTEL/2012/45237..